www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 నవంబర్ 2025

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

రానున్న పదో తరగతి పరీక్షల్లో ఇప్పటినుంచే నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని డిఇఒ షేక్ సలీం బాషా కోరారు. మంగళవారం భీమన పల్లి, గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో పదో తరగతి పరీక్షలపై సమీక్షించారు. విద్యార్థులను గ్రేడ్‌ల వారీగా విభజించి వేరువేరు యాక్షన్ ప్లాన్లు అమలు పరచడం ద్వారా నూరు శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని డిఇఒ సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి సత్తి సత్య కృష్ణ ఉన్నారు.

జిల్లాల పునర్విభజనతో మారిన స్వరూపం

- 'తూర్పు'లోకి రాయవరం, మండపేట కపిలేశ్వరపురం మండలాలు
- పెద్దాపురం డివిజన్‌లోకి సామర్లకోట
- రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా

పెద్దాపురం డివిజన్‌లోకి చేరనున్న సామర్తకోట పట్టణం

ప్రజాశక్తి - కొవ్వూరు

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనతో మరోసారి జిల్లాల స్వరూపం మారనుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు రకాల మార్పులు చోటు చేసుకోనున్నాయి. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సిఎం చంద్రబాబు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన మార్పులు చేర్పులపైన పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటి వరకూ కాకినాడ జిల్లా కాకినాడ డివిజన్లో పరిధిలో ఉన్న సామర్లకోటను పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేయనున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు రాజమహేంద్రవరం డివిజన్‌లో విలీనం చేసేందుకు నిర్ణయించారు. ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భాగంగా ఉన్న రంపచోడవరాన్ని నూతన తూర్పుగోదావరి జిల్లాలోకి విలీనం చేసేందుకు తొలిత ప్రతిపాదించారు. 24.48 లక్షల జనాభాతో రాష్ట్రంలో కెల్లా పెద్ద జిల్లాగా మారనున్నడంతో ఆ ప్రతిపాదనను విరమించారు.

పోలవరం జిల్లాకు గ్రీన్ సిగ్నల్

పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలను అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, అనిత నారాయణ జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో బృందం జిల్లాల పునర్విభజనపై అధ్యయనం చేసింది. కేబినెట్ మంత్రుల ప్రతిపాదనలపై సిఎం చంద్రబాబు సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాలను, ఐదు డివిజన్‌లలో ఒక మండల కేంద్రాన్ని కొత్తగా ప్రకటించారు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రంపచోడవరం చింతూరు డివిజన్లతో పాటు పోలవరం మండలాన్ని కలుపుతూ కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. పోలవరం ముంపు ప్రాంతాలు అభివద్ధి లక్ష్యంగా నూతన జిల్లాను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. రంపచోడవరం డివిజన్‌లో దేవీపట్నం, వై.రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలను చేర్చారు. చింతూరు డివిజన్ పరిధిలో ఎటపాక చింతూరు, కూనవరం వర రామచంద్రపురం మండలాలను చేర్చారు. వైసిపి హయాంలో రంపచోడవరం, చింతూరు డివిజన్లను, పాడేరు, అరకును కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లాగా మర్చారు. దీంతో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జిల్లా కేంద్రమైన పాడేరు చింతూరుకి 215 కిలోమీటర్ల దూరం ఉండడంతో నానా కష్టాలు పడ్డారు. వీటిని దృష్టిలో పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే పోలవరం ప్రజలు జిల్లా కేంద్రమైన రంపచోడవరం రావాలంటే కొన్ని ఇబ్బందలు తప్పవు. వారు పోలవరం నుంచి రాజమహేంద్రవరం వచ్చి అటు నుంచి రంపచోడవరం వెళ్లాల్సి వుంటుంది. దీనిపై ప్రజల్లో భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నూతన జిల్లాగా ఏర్పాటు చేయడం పట్ల గిరిజనుల్లో హర్షం వ్యక్తమ అవుతుంది.

ఇదిలా ఉండగా తూర్పు గోదావరి జిల్లాలో విలీనమైన గోపాలపురం మండలాన్ని ఏలూరు జిల్లాలో విలీనం చేస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కాని సమీక్షలో దీనిపై ఎలాంటి ప్రకటన రాలేదు. అలాగే రామచంద్రపురం మండలాన్ని కాకినాడలో విలీనం చేయాలనే డిమాండ్ బలంగా ఉంది. కాని దీనిపైనా ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు. దీంతో రామచంద్రపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే కొనసాగనుంది. మార్పులు, చేర్పులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టింది.

నైట్ వాచ్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు నాయకుల డిమాండ్

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

నైట్ వాచ్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్‌మెన్ల సంఘం సమావేశం మంగళవారం అమలాపురం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. బకాయి జీతాలు, ఉద్యోగ భద్రత, నైట్ వాచ్‌మెన్లను అటెండర్లగా తీసుకోవాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు జి. దుర్గాప్రసాద్, నూకల బలరాం, వాచ్మెన్ సంఘం అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైట్ వాచ్మెన్‌గా పనిచేస్తున్న వారికి రావలసిన బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నైట్ వాచ్మెన్ తో పగలు పనిచేయించుకోకూడదని అన్నారు. వీరిని స్కూల్లో అటెండర్ నియమకానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని దీని మీద రాబోవు కాలంలో పోరాటాలు చేయాలని సమావేశం తీర్మానించారు. అదేవిధంగా విశాఖలో ఈ ఏడాది డిసెంబర్ నెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే అఖిలభారత సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేసి పిలుపునిచ్చారు. సమావేశంలో నైట్ వాచ్మెన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి సత్యనారాయణ, సంఘ కోశాధికారి శేఖర్,నాయకులు తాతాజీ, కృష్ణ బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నంపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న రూ.42.80లక్షల నిధులతో సిసి రోడ్డుకు, అలాగే చిన కొత్తలంక గ్రామంలో రూ.43.66 లక్షలతో ఆరు సిసి రోడ్లు, మర్లపాలెంలో రూ.15లక్షల వ్యయంతో చేపట్టానున్న సిసి రోడ్లకు మంగళవారం ఎంఎల్ఎ సుబ్బరాజు భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబివృద్ధికి నోచుకోని రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అత్యధిక నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని సూచించారు. అలాగే డ్వాక్రా సంఘలలోని మహిళలకు ఫార్మర్స్ ప్రొడ్యూస్ గ్రూప్‌లోని కిసాన్ మహిళా సంఘాలలోని 30 గ్రూప్‌లకు రూ.3 లక్షల చెక్కును మహిళకు అందజేశారు. కార్యక్రమంలో గోలకోటి దొరబాబు, పొద్దోకు బాలు, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు లతో పాటు కూటమి నాయకుల పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న ముమ్మిడివరం జడ్జి రహంతుల్లా

ప్రజాశక్తి - ముమ్మడివరం

మహిళలు రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జడ్జి రహంతుల్లా అధ్యక్షతన మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఎజిపి కాశి సిద్ధార్థ కుమార్, ప్యానల్ లాయర్ కెఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌బిఎన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులలో మానసిక పరివర్తనకు జిఎస్‌బిఎన్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ముమ్మిడివరం మండల విద్యాశాఖధికారి కె.గౌరీశంకర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గిడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరీశంకర్ పాల్గొని ఇటీవల ట్రస్ట్ నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పేద విద్యార్థికి రూ.5వేల నగదు, మెడిసిన్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని, రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్.పరిమళ, పి.శివనాగరాజు, ఎస్ఎన్.మునేశ్వరరావు, వి.వరప్రసాద్, డాక్టర్ జెవిఎల్.నరసింహారావు, పి.లక్ష్మీశ్రీనివాసన్, వై.బాలరాజు,విజయ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నియోజకవర్గం నలు మూలల నుంచి ప్రజలు హాజరై అర్జీలు అందజేశారు. ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కారం సూచించడమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశమని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. మొత్తం 210 అర్జీలను ఎంఎల్ఎకు అర్జీదారులు అందజేశారు. అర్జీలను పరిశీలించాలని అధికారులకు ఎంఎల్ఎ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు

వైసిపికి పలువురి రాజీనామా

ప్రజాశక్తి - కె.గంగవరం

నియోజకవర్గంలోని కె.గంగవరం మండల వైసిపి బిసి సంఘం నాయకుడు జుత్తుగ శ్యాం ప్రసాద్, కుడుపూరు సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి గ్రామ ఎంపిటిసి సభ్యుడు కట్ట రామకృష్ణ, కూళ్ళ ఎంపిటిసి సభ్యుడు పిల్లి దుర్గాప్రసాద్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వారు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారంతా ఐదేళ్లుగా వైసిపికి పనిచేశామన్నారు. అయితే పార్టీలో గుర్తింపు లేదని, తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు అనుకున్న విధంగా చేయలేకపోయామన్నారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆయా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలకు తమను పిలువక పోవడం, ఆయన అనుసరిస్తున్న విధానాలకు మనస్థాపం చెంది వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. మండల బిసి సంఘం నాయకుడు జుత్తుగ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులు తమను గుర్తించకుండా ఏడాదికాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరం పెట్టడం, దీనిపై ఇప్పటి వరకు వేచి చూశామన్నారు. అయితే ఏ విధమైన స్పందన లేకపోవడంతో పార్టీని వీడుతున్నామన్నారు. వీరు అనుసరిస్తున్న విధానాలు ఇప్పటికైనా మార్పు లేకుంటే మరింత మంది సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు పార్టీని వదిలి బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా వారు వివరించారు.

పలు చోట్ల రైతన్నా మీకోసం

పాల్గొన్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ప్రజాశక్తి - యంత్రాగం

జిల్లాలో పలుచ్లో రైతన్నా మీకోసం కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు తది తరులు పాల్గొన్నారు.

కొత్తపేట: మండల పరిధిలోని బిళ్లకుర్రు శివారు కముజువారిపాలెంలో రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు, పెట్టుబడి సహాయం, వ్యవసాయ పరమైన అవ కాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మాకనపాలెం లో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మంగళవారం పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్య నారాయణ పాల్గొన్నారు. ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అన్న దాత సుఖీభవ - పిఎమ్ కిసాన్ పథకాల ద్వారా ప్రభుత్వం రైతులకు భరోసా కల్పిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తూ రాయితీపై విత్తనాలు, యంత్ర పరికరాల అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మీ, జెడ్‌పిటిసి కశిరెడ్డి ఆంజనేయులు, ఎంపిపి కుసుమ వనజకుమారి, మాజీ జెడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు, సర్పంచ్ మద్దాల బాబూరావు, ఎంపిటిసి వలవల సాయిబాబు,జనసేన మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా, టిడిపి మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు మద్దాల తమ్మన్న, పిఎసిఎస్ ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఎన్‌విివి.సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

మాకనపాలెంలో రైతన్నా మీకోసంలో ఎంఎల్ఎ గిడ్డి

పి.గన్నవరం: సేంద్రియ వ్యవసాయంతో అందరి ఆరోగ్యానికి భరోసా కల్పించ వచ్చని సొసైటీ ఛైర్మన్ మట్టపర్తి వెంకటేశ్వరరావు సూచించారు. ముంగండ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ పరిధి పోతవరం, ముంగండ గ్రామాలలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రసాయనికి ఎరువుల వినియోగంతో ఆహారం విష తుల్యమ వుతుందన్నారు. అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రియ సేద్యం వైపు దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ శేషగిరిరావు, ఆర్ఎస్ కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** నీటి భద్రత, డిమాండ్ ఆణవరిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్ అనే పంచ సూత్రాలు ద్వారా ప్రభుత్వం అన్న దాతలకు అండగా నిలుస్తుందని టిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ అన్నారు. పుల్లేటికుర్రు శివారు వ్యాఘ్రేశ్వరంలో మంగళవారం రైతన్నా మీ కోసంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సురేష్ కుమార్ మాట్లాడుతూ రైతులంతా ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పి.రాంబాబు, సిహెచ్. హరికృష్ణ, కె.కృష్ణ,వ్యవసాయ శాఖ సిబ్బంది, విఎఎ ఎ.బాలకృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముంగండ సొసైటీ ఆధ్వర్యంలో ..

పుల్లేటికుర్రులో పాల్గొన్న డివివి, సొసైటీ ఛైర్మన్ తదితరులు

మాట్లాడుతున్న ఎంపిడిఒ రాజు

ఉపాధి సామాజిక తనిఖీ పారదర్శకంగా జరగాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామాల పరిధిలో పారదర్శకంగా జరగాలని ఎంపిడిఒ ఎ.రాజు సూచించారు.ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలలో 2024 - 25 వార్షిక సంవత్సరంలో జరిగిన పనులు మీద, 18వ విడత సామాజిక తనిఖీ నిర్వహించేందుకు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి పనుల నిమిత్తం ఖర్చు చేసిన నిధుల వివరాలు ఆడిట్ అధికారులకు సక్రమంగా అందజేయాలన్నారు. అలాగే వాటి నిజ నిర్ధారణకు అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని ఆయన ఆదేశించారు. దీని నిమిత్తం ఎవరు కూడా ఎటువంటి అవకతవకలకు పాల్పడ వద్దని అన్నారు. కార్యక్రమంలో ఎపిఒ అరుణకుమారి, పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పిలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవస్థలకు ఆధారం రాజ్యాంగం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

దేశంలోని వ్యవస్థలన్నీ రాజ్యాంగం మీద ఆధారపడి పనిచేస్తున్నాయని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. మలికిపురం డిగ్రీ కాలేజీలో మంగళవారం ఎఐఎస్ఎఫ్, ఎఐవైఇ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభకు ఎంఎల్ఎ దేవ వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. న్యాయవాది దేవ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జడ్‌పిటిసి బళ్ళ ప్రసన్నకుమారి, మట్టా శైలజ, బత్తుల. లక్ష్మణరావు, మలికిపురం సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, ఎంపిపిలు వీరా మల్లిబాబు, మెడిచర్ల సత్యవేణి, భూపతి. అజయకుమార్, నల్లి శివకుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రవికుమార్, గెడ్డం. తులసీ భాస్కర్, తోటే ప్రతాప్, ప్రిన్సిపల్ ఆనంద మహని, అధ్యాపకులు పాల్గొన్నారు.

మినీ అంగనవాడీ సెంటర్ల అప్‌గ్రేడ్

నియామక పత్రాలు అందిస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కె.గంగవరం

నియోజవర్గంలోని కె.గంగవరం మండలంలో నిర్వహిస్తున్న 4 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు అంగన్‌వాడీ వర్కర్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో మండలంలోని కొత్త కొంపలు, నీలగిరి పేట, కొనరేవు పాడు, నల్లచెరువు గట్టు అంగన్‌వాడీ కేంద్రాలు ఇకనుంచి పూర్తిస్థాయిలో సేవలు అందించనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా విద్యతో పాటు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తగిన నిధులు కేటాయించ డం జరు గుతుందని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ వివి.వరహాలక్ష్మి, సూపర్‌వైజర్లు పార్వతి, మాణిక్యాంబ, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు అందజేస్తున్న డివైఇఒ

దాతల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పాఠశాలల్లో దాతలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రామచంద్రపురం డివైఇఒ పి.లక్ష్మణమూర్తి అన్నారు. మంగళ వారం మాచర ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండపేటకు చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కీర్తిశేషులు గాడేపల్లి అనంత పార్వతీశం పేరిట ఆయన సతీమణి బాలా త్రిపురసుందరి, ఆయన తనయుడు మాచర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయుడు జివి కలసి రూ.15 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను అందజేశారు. వీటిని డివైఇఒ విద్యార్థులకు పంపిణీచేశారు. ఉపాధ్యాయుడు జివిని డివైఇఒ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ- 2 విజయకుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు .

గౌరవ వేతనాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

పెండింగ్ లో ఉన్న ఎంపిటిసి సభ్యులు గౌరవ వేతనాలను విడుదల చేయాలని సఖినేటిపల్లి మండల ఎంపిటిఇస కో ఆప్షన్ సభ్యులు బళ్ళ నోబుల్ ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళ వారం ఆయన సఖినేటిపల్లిలో మాట్లాడుతూ 25 నెలలుగా ఎంపిటిసి సభ్యుల గౌరవ వేతన బకాయిలు నిలిచిపోయాయని ఆయన వాపోయారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. పోలింగ్‌లో విద్యార్థులే విద్యార్థి నాయకుడిని ఓటు వేసి ఎన్నుకున్నారు. విద్యార్థులంతా ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన కల్పించారు. పరిశీలికలుగా పాఠశాల హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్, ఉపాధ్యాయులు రామ తులసి వ్యవహరించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను లెక్కించారు. విజేతలను ప్రకటించి వారిని అభినందించారు.

కార్టూ'నిజం'



రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు..చెబితే అలా నవ్వుతాడేమిటి...?
-శేఖర

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన అమలాపురం రూరల్ సాకుర్రు గ్రామానికి చెందిన ఆకుల సత్యవతికి రూ.23,300, బొంతు మణికంఠకి రూ.28,500 చెక్కులను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు సమక్షంలో అందజేశారు. మంగళ వారం అమలాపురం క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడ సోంబాబు, మెట్ల రమణ బాబు, ఎఎంసి ఛైర్మన్ అధికారి జయవెంకట లక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు చోల్లంగి సాయిబాబా, ముత్తాబత్తుల రమణ, బండారు వెంకటేశ్వటరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన

కామనగరువులో రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని చిట్టమ్మ చెరువు ఫ్లయ్‌ఓవర్ వద్ద చేపడుతున్న రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజలపూడి నాగేశ్వరరావు, మాజీ గ్రామ సర్పంచ్ రాజలపూడి భీముడు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - యానాం

పిల్లంక నుంచి యానాం నల్లచెరువుకు వచ్చే మంచినీటి కాలువలో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయిందని స్టేషన్ ఇన్‌ఛార్జ్, ఎఎస్‌ఐ అరదాడి పోచయ్య తెలిపారు. మృతిని వ్యక్తి వయస్సు 50 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చిలో భద్రపరిచామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఒకే రోజు రెండు బైకుల చోరీ

ప్రజాశక్తి- గోపాలపురం

గోపాలపురంలో బ్యాంకు ఆఫ్ బరోడాను ఆనుకుని ఉన్న రజకులపేటలో ఒకే రోజు రెండు బైకులు చోరీకి గురయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. తుట్ట అంజిబాబు టిఫిన్ సెంటర్ పెట్టుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం రాత్రి రజకులపేటలో తన ఇంటి వద్ద సీడీ డీలక్స్ బైకును పార్క్‌చేశాడు. తెల్లవారు జామున చూసేసరికి బైకు అదృశ్యమైంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా పక్కన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న మేక దుర్గారావు తన ద్విచక్ర వాహనాన్ని ఆదివారం అర్ధరాత్రి పక్క వీధిలో పెట్టాడు. తెల్లవారుజామున లేచి చూసేసరికి తన ద్విచక్ర అదృశ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో గుర్తుతెలియని వ్యక్తులు తన బైకును దొంగిలించారని దుర్గారావు తెలిపాడు. ఆరు నెలల క్రితం తెలిసిన వారి నుంచి స్కూటీని తెచ్చుకుని వాడుతున్నానని తెలిపారు. ఇప్పుడు దీన్ని కూడా దొంగిలించారని వాపోయాడు. గోపాలపురం పరిధిలో ఇంతకుముందు కూడా పలువురు బైకులు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ చోరీలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

స్వమిత్వ గ్రామసభల నిర్వహణ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో స్వమిత్వ గ్రామసభలను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎస్.ముప్పవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్ముడు అధ్యక్షతన నిర్వహించిన సభలో డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రవణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రజల సమక్షంలో వెరిఫికేషన్ నిమిత్తం ఈ సభను నిర్వహిస్తున్నామన్నారు. గృహ యజమానులు వారి సరిహద్దులు సరిపోల్చుకోవాలన్నారు. ఫారం టు ద్వారా అంగీకారం ఇవ్వాలని, కొలతల్లో ఏవైనా తేడాలుంటే ఫారం3 ద్వారా అభ్యంతరాలు తెలియజేయొచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒ, విలేజ్ సర్వేయర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో మరోసారి రికార్డుల ఆధారంగా వీటిని పరిశీలించి చేస్తారని తెలిపారు. సర్వే చేసిన యజమానుల పేర్లు, కొలతలు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామ తులసి చదివి వినిపించారు. పలువురు గ్రామస్తులు అడిగినటువంటి ప్రశ్నలకు మండల అధికారులు సమాధానాలిచ్చారు. మండల సర్వేయర్ శేషు, విలేజ్ సర్వేయర్ నాగసాయి, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని, ట్రిపుల్ రైడింగ్ చేస్తే జరిమానా తప్పదని ఎస్ఐ డి.రవికుమార్ వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం ఉండ్రాజవరం, పాలంగి ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ ఉపయోగం, తదితరాలపై అవగాహన కల్పించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తున్న పలువురుకి జరిమానా విధించారు. .

రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీగా కూర్చొన విద్యార్థులు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం జడ్‌పి ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా 26. 11. 1949 ఆకారంలో మంగళవారం ఆశీనులై విద్యార్థుల నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వి.శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు, విద్యార్థులను అభినందించారు.

ఆక్వా అక్రమ చెరువులపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి కాట్రేనికోన

మండలంలోని పెనుమల్ల గ్రామంలో కొందరు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా రొయ్యలు సాగు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని బాధిత రైతులు కొండేటి సత్యనారాయణ, ధనలక్ష్మి, రేలంగి వరలక్ష్మి, జాను శ్యామలాదేవి తదితరులు కోనసీమ కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం వారు విలేకరులకు తెలియజేశారు. కొబ్బరి తోటలు, నివాస గృహాలను ఆనుకుని ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా 10 నుంచి 15 ఎకరాలలో ఆక్వా అక్రమ సాగు చేయడం వలన తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఉప్పు నీటి కాలుష్యంతో అనారోగ్యం బారిన పడుతున్నామని వారు వాపోయారు. ఒక్కో రైతుకు10 నుంచి 40 కొబ్బరిచెట్లు ఉప్పునీటి ప్రభావంతో చనిపోయాయన్నారు. తాగునీరు అసౌకర్యంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామన్నారు. పక్కనే ఉన్న దేవస్థానంకు చెందిన భూములు కూడా పండక పోవడంతో ఆదాయం లేక గుడిలో దీపం పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. ఆక్వా చెరువులు వల్ల భూగర్భ జలాలు ఉప్పుగా మారిపోయాయని ఆందోళన చెందారు. స్థానిక రైతులు వంగా మల్లికార్జునరావు, కొండేటి సత్యనారాయణ, మురుకూరి ప్రసాద్, కట్ట వేణుగోపాల్ తదితరులు 15 ఎకరాల వరకు కొబ్బరి తోటలను అనుకుని ఆక్వా చెరువులను అక్రమంగా తవ్వేశారన్నారు. వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఆ ఫిర్యాదులో బాధిత రైతులు కోరారు. జిల్లా గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదు చేసినా స్థానిక రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు మొక్కుబడిగా విచారణ చేసి ఏ చర్య తీసుకోవడం లేదని బాధిత రైతుల ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ప్రభుత్వ జిఒల ప్రకారం వెంటనే నిబంధనలకు విరుద్ధంగా తవ్విన ఆక్వా రొయ్యల చెరువులను తొలగించాలని బాధిత రైతులు కోరారు.

డిప్యూటీ సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

మాట్లాడుతున్న కల్టెకర్ మహేష్‌కుమార్

డిప్యూటీ సిఎం కె.పవన్ కళ్యాణ్ పర్యటనను అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులకు సమావేశం నిర్వహించి ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు, పర్యటన నిర్వహణ తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న డిప్యూటీ సిఎం పర్యటనకు సంబంధించి అధికారులు తమకు కేటాయించిన విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పల్లె పండుగ 2.0 రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గూడపల్లి హెలిప్యాడ్ నుంచి కేసనపల్లి వ్యూ పాయింట్, రైతులతో ముఖాముఖి ఛాయాచిత్ర ప్రదర్శన తిలకించడం, శివకోడు నందు పల్లె పండుగ 2.0 పైలాన్ ఆవిష్కరణ, ఎగ్జిబి షన్ తిలకించడం, జ్యోతి ప్రజ్వలన, బహిరంగ సభ వేదిక ఏర్పాట్లపై అధికా రులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జెసిః టి.నిసాంతి. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం పర్యటన వివరాలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈనెల 26వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు హైదరాబాదు బేగంపేట విమానాశ్రయం నుంచి విమానంలో బయలుదేరి 9:45 గంటలకు మధురపూడి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి ఆయన హెలికాప్టర్లో బయలుదేరి ఉదయం 10:10 గంటలకు మల్కిపురం మండలం గూడపల్లిలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. 10 :15 గంటలకు కేశనపల్లి వ్యూ పాయింట్ చేరుకొని శంకర గుప్తం మేజర్ డ్రెయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీ లిస్తారు. స్థానికంగా 20 మంది బాధిత రైతులతో ముఖాముఖిగా కొబ్బరి తోటలు దెబ్బ తినడానికి గల కారణాలపై చర్చిస్తారు. అనంతరం 11 గంటలకు రాజోలు మండలం శివకోడు రోడ్డు మార్గం ద్వారా చేరుకుని 11:20 గంటలకు ఫోటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. రాష్ట్ర స్థాయిలో పల్లె పండుగ 2.0 పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తదుపరి శివకోడు నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకొని తదుపరి విమానంలో బయలుదేరి బేగంపేట చేరుకుంటారు.

పాడగట్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడికార్డులు అందజేస్తున్న గ్రామ పెద్దలు

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిఎసిఎస్ అధ్యక్షుడు అల్లూరి కృష్ణంరాజు, ఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు, కోఆప్టెడ్ సభ్యులు వీటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం పొడగట్లపల్లి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శేషుకుమార్ అధ్యక్షతన ఎస్‌ఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించి కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి రామకృష్ణంరాజు, గోపిశెట్టి సత్తిపండు, వీటి రాంబాబు, ఎక్స్అఫిషియో సభ్యులు అల్లూరి పెద కృష్ణంరాజు, ఎంఇ బైర్రాజు శ్రీనివాసరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం కుంచనపల్లి దొరబాబు, జవ్వాది శ్రీనివాస్, పళ్ల బాబి సుమారు 400 వందల మంది విద్యార్థులకు రూ.15 వేలు విలువచేసే ఐడెంటిటీ కార్డులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రూ.30 వేలు వెచ్చించి విద్యార్థులకు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ద్రాక్షారామం పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరుకాని వార్డు సభ్యులు

పంచాయతీ సమావేశానికి సభ్యుల డుమ్మా

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం గ్రామపంచాయతీ సాధారణ సమావేశాలను ఈ నెల13న పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేశారు. అయితే సాధారణ సమావేశాలకు పాలకవర్గ సభ్యులు ఎవరు హాజరు కాలేదు (కోరం లేకపోవడం) సమావేశాన్ని ఈనెల 25 వాయిదా వేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సాధారణ సమావేశానికి కూడా14 మంది పాలకవర్గ సభ్యులలో ఒక్కరు కూడా హాజరు కాలేదు. సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఈ సమావేశం కూడా వాయిదా పడింది. ఈ సాధారణ సమావేశంలో గ్రామ అభివృద్ధికి కొన్ని తీర్మానాలను అజెండాలో చేర్చిన అంశాలను సభ్యులు ఆమోదించవలసి ఉంది సభ్యులు రెండు పర్యాయాలుగా సమావేశాలకు రాకపోవడంతో తీర్మానాలు ఆమోదం కావడం లేదు. మంగళవారం సమావేశానికి కేవలం గ్రామ సర్పంచ్ అరుణ, కార్యదర్శులు మాత్రమే హాజరు కావడంతో 14 మంది సభ్యులు లేక సమావేశం సాగలేదు. దీనిపై గ్రామ వార్డు సభ్యులను ప్రశ్నించగా గ్రామపంచాయతీ సాధారణ సమావేశానికి కేవలం పాలకవర్గ సభ్యులు హాజరైతే సరిపోతుందన్నారు. అయితే ప్రతి సమావేశానికి గ్రామస్తులందరినీ పిలవడంతో సమావేశాలు రసాభాసగా జరుగుతున్నాయని అందుచేతనే సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాలేదని తెలిపారు.

పాశర్లపూడిలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి-మామిడికుదురు

పనులు చేయిస్తున్న కార్యదర్శి

స్వచ్ఛ ఆంధ్ర పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పాశర్లపూడిలో 216వ జాతీయ రహదారి ఇరువైపులా సర్పంచ్ కొనుకు ప్రేమ జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం ఇన్‌ఛార్జి కార్యదర్శి వి. వెంకటరమణ శానిటేషన్ పనులు చేయించారు ఈ సందర్భంగా గ్రామస్తులంతా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి సహకరిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు కాసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు.

స్తంభాలు వేశారు.. లైట్లు మరిచారు

తోటపేటలో వెలగని వీధి దీపాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

విద్యుత్తు లైట్లు లేక ఖాళీగా ఉన్న స్తంభం

మండలంలోని తోటపేట గ్రామంలో వీధి దీపాలు వెలగక గ్రామస్తులు ఇక్కట్లకు గురవుతున్నారు. తోటపేట మెయిన్ రోడ్డులో ఇటీవల విద్యుత్తు స్తంభాలు కొత్తవి ఏర్పాటు చేశారు. అయితే స్తంభాలు వేశారు గాని వాటికి వీధిలైట్లు ఏర్పాటు చేయలేదు. దీనిపై గ్రామస్తులు లైట్లు వెలగక రాత్రి సమయంలో ఇక్కట్ల గురవుతున్నారు. దీంతో పాటుగా తోటపేట పరిధిలోని గాంధీనగర్ దళితవాడలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదు. రెండు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో కుక్కలు, పాములు సంచరిస్తున్నాయని, పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే స్తంభాలకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, వెలగని వీధి దీపాలు స్థానంలో వాటిని తొలగించి కొత్తవి బిగించాలని తోటపేట గ్రామస్తులు, గాంధీనగర్ వాసులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి ప్రతిభాపరీక్షకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మీట్ ద సైంటిస్ట్‌కు ద్వారపూడి విద్యార్థులు

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం ద్వారపూడి శ్రీ చేకూరి కాశీ విశ్వనాథరాజు జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మీట్ ద సైంటిస్ట్‌కు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల రావులపాలెంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ ప్రతిబా పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం సాధించిన ద్వారపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు మందపల్లి హర్షవర్ధన్, ఆచంట వీర వెంకటస్వామి, ఇటికాల నాగేశ్వరరావు రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 21,22,23 తేదీలలో కాకినాడ జెఎన్‌టియులో నిర్వహించే రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షకు మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాలలో ప్రాముఖ్య మైన విజ్ఞాన స్థలాల సందర్శనకు ఎంపికైన ద్వారపూడి జడ్‌పి పాఠశాల విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అనుమాల జయచంద్ర రవీంద్ర యాదవ్, హెచ్‌ఎం సవితాల సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు పళ్ళ వీరబాబు, విశ్వ సాహితీ కళావేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విఆర్.సుబ్రమణ్యం, జన విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయి అధ్యక్షులు కొన్ని గాబ్రియల్, గైడ్ టీచర్ నాగళ్ళ శ్రీనివాసరావు, యు.టిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు దంగేటి శ్రీనివాసరావు, జి. శివభాస్కర్ తదితరులు ఈ విద్యార్థులను అభినందించారు.

డిప్యూటీ ఎంపిడిఒగా వీర్రాజుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఆలమూరు

సంధిపూడి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సన్ముఖి వీర్రాజుకు డిప్యూటీ ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ఆయనను ఆలమూరు మండలానికే కేటాయించే విధంగా కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అంగీకారం తెలిపారు. వీర్రాజును ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి తోరాటి సీతామహలక్ష్మి రాంబాబు, ఎంపిడిఒ ఎ.రాజు, మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, సంధిపూడి, పినపళ్ల సర్పంచులు తోట భవానీ వెంకటేశ్వరరావు, సంగిత సుభాష్ మంగళవారం అభినందించారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం కె.గంగవరం మండల వైసిపి నాయకులు పలువురు టిడిపిలో చేరారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, టిడిపి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో వీరంతా చేరారు. వీరిని మంత్రి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. టిడిపిలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగల్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపిటిసి కోట రామకృష్ణ, కూళ్ల ఎంపిటిసి పిల్లి దుర్గాప్రసాద్, కె.గంగవరం మండలం వైసిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్



వన్నె చింతలపూడిలో ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులకు సన్మానం

రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చాటిన జడ్‌పి ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి/సమనస నందు పాఠశాల హెచ్‌ఎం గుబ్బల నాగ సత్యనారాయణ, టెన్త్ విద్యార్థులు ఉండ్రాజవరపు భవ్యశ్రీ జ్యోత్స్న, సోరపల్లి శివవదనలను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ నెల 18 నుంచి 23 వరకు భోపాల్ లో రాష్ట్రీయ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025 నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 267 ప్రాజెక్టులలోఎపి నుంచి వెళ్లిన మల్టీపర్పస్ సైకిల్ మిల్ అక్కడ ప్రభుత్వ అధికారుల, సైంటిస్టుల, రాజకీయ నాయకుల అభిమానాన్ని పొందింది. వారిచే మన్ననలు పొందిన సందర్భంగా ఈ టీమును పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు అధ్యక్షత వహించగా పాఠశాల మాజీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు సదాశివుడు, కె.రమేష్, పరమట బీమామహేష్, విద్యార్థినిల తల్లిదండ్రులు, గిడుగు నాగేశ్వరరావు పాల్గొని ప్రధానోపాధ్యాయులను, విద్యార్థినిలను అభినందించారు. గిడుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది టెన్త్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వెండి మెడల్స్ ఇస్తానని సభాముఖంగా ప్రకటించారు. గత ఏడాది పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఆయన 20 గ్రాముల వెండిమెడల్స్ బహూకరించారు. ఈ ప్రాజెక్టు తీసుకెళ్లడానికి సహకరించిన పీడీ విఘ్నేశ్వరుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న పాఠశాలను జాతీయ స్థాయిలో నిలిపినందుకు గ్రామస్తులందరి తరుపున ఉపాధ్యాయులను, ప్రధానోపా ధ్యాయులకు సమనస సర్పంచ్ పరమట శ్యామ్, వన్నె చింతలపూడి సర్పంచ్, నక్కా రాజారత్న నాగవాణి, ఎంపిటిసి సభ్యులు నాగమణి విష్ణు ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకోవాలి

ప్రజాశక్తి-కడియం

వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకుని నాణ్యమైన, అధిక దిగుబడులు పొందాలని తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ రైతులకు సూచించారు. మంగళవారం కడియం, మాధవరాయిడు పాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయ సాంకేతికత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన కొత్త వరి, మొక్కజొన్న, మినుము, పెసర, నువ్వులు రకాలను వినియోగించు కోవాలనీ రైతులను కోరారు. అనంతరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు మార్టేరు పరిశోధన స్థానం నుంచి అభివృద్ధి చేసిన వరి చిరుసంచి రకం ఎంటియు 1426ను రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సొసైటీ చైర్మన్ వెలుగుబంటినాని, ఎడిఎ ఎస్.జయరామలక్ష్మి, ఎఒ పివి.శ్రీనివాస్, అభ్యుదయ రైతులు అన్నందేవుల చంటి, కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - కొత్తపేట

అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ, ఎంపీ

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏనుగుమహల్ వద్ద ఎంపీ హరీష్ మాదుర్, రాష్ట్ర బిసి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రెడ్డి అనంతకుమారి, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ జడ్‌పిటిసి సభ్యులు ధరణాల రామకృష్ణ ఏర్పాటు చేసిన టిడిపి స్థూపాన్ని ప్రారంభించారు. రూ.3కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమిపూజ తదితర కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో గొల్ల గూడెం లో భారతి దివ్యాంగుల, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, వికలాంగులకు యర్నగూడెం గ్రామానికి చెందిన నరహరిశెట్టి గాంధీ 30 దుప్పట్లను అందించారు. చలికాలం దృష్ట్యా దుప్పట్లను పంపిణీ చేయడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు కాగిత భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టా జగన్మోహనరావు, ధూళిపూడి రవీంద్ర, కొటికలపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఒరిజినల్ లింక్ దస్తావేజులు పోయినవి

పెన్నాడ నీరజ భర్త వీరవెంకట సత్యారావు వయస్సు 62 సం॥లు డోర్‌నెం.70-18-18/2 ఓంకారవీధి, తిలక్ రోడ్డు రాజమండ్రిలో నివసిస్తున్న నాయొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు నెంబర్లు **1. 7723/2010 ది.30-12-2010SRO** రాజమండ్రి, **2. 7217/2007 ది.7-7-2007 SRO** రాజమండ్రి, **3. 6111/2001 ది.28-11-2001 SRO** రాజమండ్రి, **4. 6112/2001 ది.28-11-2007 SRO** రాజమండ్రి, **5. 3042/1997 ది.23-06-1997 SRO** రాజమండ్రి, నెంబర్లు గల దస్తావేజులు **ది.15-11-2025** తేదిన నేను తిలక్‌రోడ్ నుండి ప్రకాష్‌నగర్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను కనిపించలేదు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

పెన్నాడ నీరజ
సెల్.9849668799

సమకూర్చిన కిట్లను ప్రజలకు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

సర్పంచ్ సుధాకర్ చొరవతో పేదలకు సాయం

ప్రజాశక్తి కాట్రేనికోన

కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ చొరవతో గుంటూరుకు చెందిన డిబిఆర్‌సి (దళిత్ బహుజన రిసోర్స్ సెంటర్) క్రిస్టియన్ ఎయిడ్ స్వచ్ఛంద సేవా సంస్థల సౌజన్యంతో గ్రామంలో కూలి లేని పేదలకు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో చాలా మంది తాటకిళ్లు నేలకొరిగాయి. తుపాను కారణంగా కూలిపనులు లేకపోవడంతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ వర్గాలకు చెందిన వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ స్వచ్ఛంద సేవా సంస్థలకు విన్నవించగా అయా సంస్థల ప్రతినిధులు స్పందించి గ్రామప్రజలందరికీ ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కాట్రేనికోన పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డిబిర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ సర్పంచ్ సుధాకర్ చొరవతోనే అధికమందికి పేదవారికి ఆర్థిక సాయం అందిస్తున్నామని విలేకరులకు తెలిపారు. డిబిఆర్‌సి స్టార్ట్ నెట్‌వర్క్, క్రిస్టియన్ ఎయిడ్ సహకారంతో జిల్లాలో మొత్తం 2500 మంది పేద ప్రజలకు ఒక్కొక్కరికీ రూ.4,500 చెప్పిన అందజేస్తున్నామన్నారు. వీటితో పాటు రగ్గు, నిత్యావసర వస్తువులు, వంటపాత్రలతో కూడిన ఒక్కొక్కటి రూ.6 వేల విలువ చేసే కిట్లను 300 మందికి అందించామన్నారు. కాట్రేనికోన గ్రామంలో 750 మందికి రూ.4500 చొప్పున డిబిటి పద్ధతిలో జమచేశామని అన్నారు. కాట్రేనికోన పంచాయతీ వద్ద లబ్ధిదారులకు కిట్లు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను సంస్థల సిబ్బంది అభినందించారు. భవిష్యత్తు లో ఏదైనా సహాయం చేసే అవకాశం ఉంటే కాట్రేనికోన పంచాయతికి మొదటి ప్రాధాన్యమిస్తామన్నారు. సాయం అందించిన సంస్థ సభ్యులకు సర్పంచ్ సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హెన్నా, ఎమ్.హేమలత, కె.వెంకటేశ్వరరావు స్థానికులు పాల్గొన్నారు.

బోడసుకుర్రు గ్రామంలో 122 మందికి..

అల్లవరం: బోడసకుర్రు గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అల్లాడి దేవ్ కుమార్ ఆధ్వర్యంలో మొంథాతుపాను బాధితులకు బ్యాంకు ఖాతాలలో నగదు జమ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఢిల్లీ కి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ హెన్నా పాల్గొని బోడసకుర్రు గ్రామ మహిళల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం 122 మంది గ్రామ మహిళలకు ఒక్కొక్కరికి రూ. 4,500 చొప్పున ఖాతాలకు నగదు సంబంధించి పత్రాలను డాక్టర్ హెన్నా, గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి , దళిత బహుజన రిసోర్స్ స్టేట్ కో ఆర్డినేటర్ హేమలత లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు బత్తుల సునీత, మట్టా జయలక్ష్మి, మట్టపర్తి నాగమణి, రొక్కాల నాగేశ్వర రావు,అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంతు హరి కృష్ణ, విప్పర్తి రామకష్ణ,భూషణం తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
OS 313/2023

వాదులు: తుమ్మల సూర్య ప్రసాద్ మరి 1 రు
ప్రతివాదులు : శ్రీమతి తుమ్మల అమ్మాజి వగైరాలు

దావా నోటీసు

టు

D 8 : రిమ్మలపూడి సత్య శ్రీదేవి W/o వెంకటరావు, ఇంటి నెం. 69-17-14, రాజేంద్రనగర్ కోలని, రమణయ్యపేట, కాకినాడ జిల్లా

D 9 : వేమూరి నరసింహారావు S/o లీలా కృష్ణ ఇంటి నెం 70-14-16/5 E1, ఇంద్రప్రస్థ రెసిడెన్సీ, జయేంద్ర నగర్, గోదారి గుంట, కాకినాడ జిల్లా

పై నెంబరు దావా లో మీకు ఎన్ని సార్లు కోర్టు ద్వారా, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా దావా నోటీసులు పంపినను, మీరు ఉద్దేశ పూర్వకముగా అందుకోనందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునదేమనగా **తే.02-12-2025 ది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు వ్యక్తిగతముగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల అక్షేపననలు తెలియ పరుచుకొనవలెను. లేనిఎడల శ్రీ కోర్టు వారు పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించడమగునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ పరచడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
పిటిషనరు తరపు న్యాయవాదులు
శ్రీమతి S.V.లక్ష్మి, B.హరిశంకర రావు
అడ్వకేట్లు యలమంచిలి,
యలమంచిలి
తేదీ:22-12-25
ఫోన్ : 9247895643

మహారాజశ్రీ కాకినాడ 6వ
అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
D.O.P.No.230/2025

Between:-
కొల్లాబత్తుల దేవకుమార్ **...పిటీషనర్**
మరియు
కొల్లాబత్తుల లక్ష్మికుమారి @ కూసి లక్ష్మి కుమారి **...రెస్పాండెంట్**

టు.

కొల్లాబత్తుల లక్ష్మికుమారి@ కూసి లక్ష్మి కుమారి D/o. కూసి రాజు, డోర్‌నెం.7-7-38/1, బలుసులపేట, సామర్లకోట-533440, కాకినాడ జిల్లా,

పై నెంబరు కేసును పిటీషనరు తన భర్త అయిన మీపై విడాకులు కోరుతూ దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున సదరు కేసులో మీరు **ది.16-12-2025** తేదీన **ఉదయం గం॥10.30ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(By Court Order)
కలకుర్చా రాహుల్
మడికి గౌతమ్ కుమార్
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9542327803

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
IA 651/2023 OS 313/2023

పిటిషనర్లు/వాదులు :
తుమ్మల సూర్య ప్రసాద్ మరి 1రు
రెస్పాండేంట్లు/ప్రతివాదులు :
శ్రీమతి తుమ్మల అమ్మాజి వగైరాలు

నోటీసు

టు:

R8 : రిమ్మలపూడి సత్య శ్రీదేవి W/o వెంకటరావు, ఇంటి నెం 69-17-14, రాజేంద్రనగర్ కోలని, రమణయ్యపేట, కాకినాడ జిల్లా

R9 : వేమూరి నరసింహారావు S/o లీలా కృష్ణ, ఇంటి నెం 70-14-16/ 5 E1, ఇంద్రప్రస్థ రెసిడెన్సీ, జయేంద్ర నగర్, గోదారి గుంట, కాకినాడ జిల్లా

పై నెంబరు పిటిషను లో మీకు ఎన్ని సార్లు కోర్టు ద్వారా, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా నోటీసులు పంపినను, మీరు ఉద్దేశ పూర్వకముగా అందుకోనందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునదేమనగా **తే 02-12-2025ది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు వ్యక్తిగతముగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల అక్షేపననలు తెలియ పరుచుకొనవలెను. లేనిఎడల శ్రీ కోర్టు వారు పై నెంబరు పిటిషను మీ పరోక్షమున తీర్మానించడమగునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ పరచడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
పిటిషనరు తరపు న్యాయవాదులు
శ్రీమతి S.V.లక్ష్మి, B.హరిశంకర రావు
అడ్వకేట్లు యలమంచిలి,
యలమంచిలి
తేదీ:22-12-25
సెల్ : 9247895643

ప్రకటన

మా క్లయింటు పూర్వం తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, నరసింగపురం గ్రామం, అగ్రహారం డోర్.నెం.2-13రు కాపురస్తులు **శ్రీ మేడిశెట్టి పేర్రాజు గారి భార్య మేడిశెట్టి లక్ష్మి గారు** మాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు భర్త గారైన శ్రీ మేడిశెట్టి పేర్రాజు, S/o. మేడిశెట్టి అప్పారావు (లేటు) గారి పుర్వర్జితపు ఆస్తులైన అనగా కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, నరసింగపురం గ్రామం సర్వే నెం.64రులో 569 చదరపు గజాల స్థలంను మా క్లయింటు భర్త గారైన శ్రీ మేడిశెట్టి పేర్రాజు, మరియు ఆయన తమ్ముడు మేడిశెట్టి సత్తిబాబు 1985 సం॥రం పూర్వమే మూజువాణిగా వాటాలుగా పంచుకొనగా మా క్లయింటు భర్త గారైన శ్రీ మేడిశెట్టి పేర్రాజు గారికి 569 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపు ఉన్న 284 చదరపు గజాల స్థలం వాటాగా దాఖలు పడినది ఆనాటినుండి వారి యొక్క స్వాధీన సంపూర్ణ హక్కులో ఉంటూ మా క్లయింటు భర్త గారైన శ్రీ మేడిశెట్టి పేర్రాజు, S/o. మేడిశెట్టి అప్పారావు (లేటు) వారి జీవిత కాలంలో ది.18-02-2025వ తేదిన వీలునామా అనే మరణశాసనం వ్రాయడంమైనది. ది.22-06-2025వ తేదిన శ్రీ మేడిశెట్టి పేర్రాజు కాలం చేసినారు. వారు వ్రాసిన వీలునామా అనే మరణశాసనం రీత్యా పైన ఉదహరించిన 569 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపు ఉన్న 284 చదరపు గజాల స్థలంను మా క్లయింటు చెందచేసినారు మరియు వారి అనంతరం సదరు వీలునామాలో అంశములు ప్రకారం మా క్లయింటుకు దాఖలుపడిన నాటినుండి నేటి వరకూ మా క్లయింట్ వారి యొక్క స్వాధీన సంపూర్ణ హక్కులో ఉన్న 569 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపు ఉన్న 284 చదరపు గజాల స్థలం మరియు అందులో గల బంగళా పెంకుటింటిని పై శ్రీ మేడిశెట్టి పేర్రాజు గారి తమ్ముడు మేడిశెట్టి సత్తిబాబు భార్య శ్రీమతి మేడిశెట్టి రాజేశ్వరి గారు తప్పుడు పత్రాలను సృష్టించి వారికీ వచ్చిన వాటా ఆస్తితో పాటు మా క్లయింట్‌కు దాఖలుపడిన నాటి నుండి నేటి వరకూ మా క్లయింట్ వారి యొక్క స్వాధీన సంపూర్ణ హక్కులో ఉన్న 284 చదరపు గజాల స్థలంను కూడా అమ్ముటకు ప్రయత్నించుచున్నారు అని తెలియవచ్చింది. కావున యావన్మందికీ తెలియజేయునది ఏమనగా వీలూనామా అనే మరణశాసనం లో అంశములు ప్రకారం మా క్లయింటుకు దాఖలుపడిన నాటినుండి నేటి వరకూ మా క్లయింట్ వారియొక్క స్వాధీన సంపూర్ణ హక్కులో ఉన్న 569 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపు ఉన్న 284 చదరపు గజాల స్థలం పై ఎవరైన మా క్లయింట్ యొక్క స్థలం అనగా బంగళా పెంకుటింటిని తీసివేసిన స్థలం పై కొనుగోలు మరియు అమ్మకాలు జరిపించిన యెడల అవి ఏమియు మా క్లయింట్ ను బైండు చేయనేరవు మరియు మా క్లయింట్ తీసుకోను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు పూర్తి భాధ్యత వహించివలసి ఉంటుంది అని యావన్మందికీ ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది.

షెడ్యూలు: పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం సబ్-రిజిస్ట్రారులో చేరిన, నరసింగపురం పంచాయితీ, అగ్రహారం గ్రామం తాలూకు సర్వే నెం.64రు దాఖలా డోర్‌నెం.2-15రు గల బంగళా పెంకుటింటిని తీసివేయగా ప్రస్తుతం ఉన్నటువంటి 284 చదరపు గజాల లేక 237.45 చదరపు మీటర్లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొల్లలు వివరం: **తూర్పు:** అ.47.4 అం.లు లేక 14.32 మీటర్లు ముప్పిడి సూర్యారావు గారి ఇల్లు. **పడమర:** అ.47.4 అం.లు లేక 14.32 మీటర్లు దారిమార్గం అవతల నా తాలూకు ఇల్లు, స్థలం. **ఉత్తరం:** అ.54.0 అం.లు లేక 16.45 మీటర్లు అ.33.0 అం.లు మేడిశెట్టి సత్తిబాబు గారి స్థలం. **దక్షిణం:** అ.54.0 అం.లు లేక 16.45 మీటర్లు రోడ్డు.

సదరు హద్దులు మధ్యస్థమైన 284 చదరపు గజాల స్థలము, అందలి నీటివనరులు, మార్గపు హక్కులు, వగైరా యావత్తు యీజిమెంటు హక్కులతో సర్వం సహా..

పలివెల వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#1-12-5, మిలటరీ రోడ్, భానుగుడి జంక్షన్ దగ్గర,
కాకినాడ. సెల్: 98488 48152